# చెప్పుకోండి చూద్దాం !

పల్లవి : నేనెవరో చెప్పుకోండి మీలో ఎవరైనా
నేనెవరో కనుక్కోండి మీలో ఒకరైనా
పిల్లల్లారా పిడుగుల్లారా
బుడతల్లారా చిరుతల్లారా
మీలో ఎవరైనా ॥నేనెవరో॥

చరణం: శరీరంలోన ఉన్న అన్ని స్థానాల్లో ఉంటా
నేనైతే ఎముకను కాను
కణాలెన్నో కలిగున్న కణజాలాన్ని నేను
నేనైతే కండరం కాను
వ్యాధి కారకాలేవీ లోక్కి రాకుండా చూస్తా
నేనైతే యాంటీ బాడీ కాను
లోన వ్యర్థాలనన్నీ వసర్జన కొరకు పంపుతా
నేనైతే కిడ్నీని కాను
ప్రాణాలు నిలబెట్టు ప్రాణ దాత నేను
నేనేమో ఆక్సిజన్ కాను
వాయు మార్పిడిలో ముఖ్య పాత్ర నాది
నేనేమో ఆల్వియోలై కాను
దేహమంత ప్రవహించు జీవ నది నేను
ఎర్ర రంగు లోన ఉంట చూస్తే తట్టుకోరు
గుండె లోకి వెళ్లి వస్తా
గుట్టు అంతా నాలోనంట
ఇప్పటికైనా తెలిసిందా
నేనెవరు ? ఎవరు ? ఎవరూ ????
రక్తం రక్తం రక్తం

ignitephysics.weebly.com

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

BORRA BHASKARA RAJU - 9533399981
SA(BS) – Z.P. H.S. – DENDULURU
WEST GODAVARI DISTRICT.

రచన
బొర్ర భాస్కర రాజు
మరియు
వి.నాగమూర్తి